రెండో ప్రపంచ యుద్ధం తరువాత ప్రపంచం

1. మార్కు ప్రశ్నలు

1. N A T O ను విస్తరించండి?

జ।। North Atlantic Treaty Organization.

నార్త్ అట్లాంటిక్ ట్రీటీ ఆర్గనైజేషన్.

2. C T B T అంటే ఏమిటి?

జ।। Comprehensive Test Ban Treaty (సమగ్ర అణ్వస్త్ర పరీక్షల నిషేధ ఒప్పందం)

3. అలీన విధానం అంటే ఏమిటి?

జ।। అటు అమెరికా కూటమిలోను, ఇటు రష్యా కూటమిలోను చేరకుండా స్వతంత్ర విదేశాంగ విధానాన్ని అవలంబించడమే అలీన విధానం.

4. నిరాయుధీకరణ అంటే ఏమిటి?

జ।। ప్రపంచ రాజ్యాలు యుద్ధ సామాగ్రి నియంత్రించుకొని, ఆయుధాలని తగ్గించుకోవడమే నిరాయుధీకరణ.

5. మూడవ ప్రపంచం అంటే ఏమిటి?

జ।। కొత్తగా స్వాతంత్ర్యం పొందిన ఆఫ్రికా, ఆసియా దేశాల్ని కలిపి 'మూడో ప్రపంచం' అంటారు.

6. ప్రచ్ఛన్న యుద్ధం అంటే ఏమిటి?

జ।। రెండో ప్రపంచ యుద్ధం తర్వాత అమెరికా, రష్యాకూటమిల మధ్య ఏర్పడిన సిద్ధాంత పరమైన విభేదాల వల్ల ఏర్పడ్డ ఉద్రిక్త వాతావరణాన్ని ప్రచ్ఛన్న యుద్ధం అంటారు.

7. అలీనోద్యమ రూపశిల్పి ఎవరు?

జ।। జవహార్ లాల్ నెహ్రూ

2. మార్కుల ప్రశ్నలు

1. మాల్తోవ్ ప్రణాళిక గురించి రాయండి?

జ।। మాల్తోవ్ ప్రణాళికని రష్యా విదేశాంగ మంత్రి మాల్తోవ్ ప్రతిపాదించాడు. ఈ ప్రణాళిక ప్రకారం కమ్యూనిస్ట్ దేశాలన్నింటికీ సభ్యత్వం ఇవ్వడం జరిగింది.

- రష్యా, బల్గేరియా, పోలండ్, రుమేనియా, తూర్పు యూరప్, మంగోలియాలు ఈ ప్రణాళికలో సభ్యులు.
- అమెరికా విదేశాంగ మంత్రి మార్షల్ ప్రతిపాదించిన ప్రణాళికకు సమాధానంగా మాల్తోవ్ ప్రణాళికని రష్యా విదేశాంగ మంత్రి మాల్తోవ్ ప్రతిపాదించాడు.

– మల్తోవ్ ప్రణాళిక కమ్యూనిస్టు దేశాల భద్రతకు, కమ్యూనిజం వ్యాప్తికి ఉద్దేశించి ఏర్పడినది.

2. క్యూబా సంక్షోభం గురించి రాయండి?

జ. – క్యూబా వెస్టిండీస్ దీవుల సమీపంలోని దీవి. అమెరికాకు చేరువలో ఉంది.
– కమ్యూనిస్ట్ దేశమైన క్యూబాలో సోవియట్ యూనియన్ అనేక క్షిపణి స్థావరాలను ఏర్పాటు చేసింది.
– U.S.A తన భద్రతకు రష్యా చర్య చాలా ప్రమాదమని భావించింది.
– రష్యా నుంచి క్యూబాకు వచ్చే సైనిక నౌకల ప్రవాహాన్ని అడ్డుకునేందుకు అమెరికా 1962 Oct 22న క్యూబాని చుట్టుముట్టి నౌకా దిగ్బంధనం చేసింది.
– ఈ చర్యతో ఆగ్రహించిన రష్యా తన సైనిక నౌకా రవాణాని కొనసాగిస్తానని బెదిరించింది.
– యుద్ధం సంభవించే అవకాశం ఏర్పడడంతో U.N.O. జోక్యం చేసుకొని సమస్య పరిష్కరించింది.

3. నాటో (NATO) గురించి రాయండి.

జ. – నాటో పూర్తి రూపం నార్త్ అట్లాంటిక్ ట్రీటీ ఆర్గనైజేషన్
– సోవియట్ కూటమికి వ్యతిరేకంగా ఏర్పాటైన రక్షణాత్మక వ్యవస్థ
– 1949 April 4న వాషింగ్టన్‌లో అమెరికా దాని మిత్రరాజ్యాలు సమావేశమై ఈ ఒప్పందాన్ని కుదుర్చుకొన్నాయి.
– ఈ కూటమిలోని సభ్యులు తమ మధ్య వివాదాల్ని శాంతియుతంగా పరిష్కరించుకొని, విదేశీ దురాక్రమణని సంయుక్తంగా ప్రతిఘటించాలని ఒప్పందం చేసుకున్నారు.
– నాటో ఒప్పందం ముఖ్యోద్దేశం పశ్చిమ యూరప్‌లో సోవియట్ విస్తరణని నిలువరించటం.

4 మార్కుల ప్రశ్నలు

1. రెండవ ప్రపంచయుద్ధం తర్వాత సైనిక కూటములు ఏ విధంగా ఏర్పడ్డాయో వివరించండి.

జ. రెండవ ప్రపంచయుద్ధానంతరం రెండు వ్యతిరేక సైనిక కూటములు ఏర్పడ్డాయి.
– రష్యా, అమెరికాలు రెండవ ప్రపంచ యుద్ధంలో జర్మనీకి వ్యతిరేకంగా కలిసి పోరాడాయి. అయితే యుద్ధానంతరం ఈ రెండు దేశాల మధ్య సిద్ధాంతపరమైన విభేధాలు తలెత్తాయి.
– ఈ విభేదాల ఫలితంగా ప్రచ్ఛన్న యుద్ధం సంభవించింది.
– అమెరికా నాయకత్వంలో పెట్టుబడిదారీ దేశాలకి వ్యతిరేకంగా రష్యా సోవియట్ కూటమిని ఏర్పాటు చేసింది.
– రష్యా నాయకత్వంలోని కమ్యూనిస్టు దేశాలకు వ్యతిరేకంగా అమెరికా నాటో కూటమిని ఏర్పాటు చేసింది.
– రష్యా ఏర్పాటు చేసిన కూటమిని వార్సా కూటమి అని, అమెరికా ఏర్పాటు చేసిన కూటమిని

నాటో కూటమి అని అంటారు.

- దీంతో ప్రపంచం రెండు సైనిక కూటములుగా విడిపోయినట్లయింది. దీనికి కారణం ఈ రెండు దేశాల మధ్య ఉన్న సిద్ధాంతపరమైన విబేధాలే.

2. భారతదేశ అలీన విధానం గురించి రాయండి. (లేదా) అలీనోద్యంలో భారతదేశ పాత్రని తెల్పండి.

జ. - భారతదేశ విదేశీ విధానంలో ప్రముఖ లక్షణం అలీన విధానం

- భారతదేశం అటు అమెరికా కూటమిలోను, ఇటు రష్యా కూటమిలోను చేరకుండా స్వతంత్ర్య విధానాన్ని అనుసరించింది. ఈ విధానమే అలీన విధానం.
- ఏ కూటమిలోను చేరకుండా ప్రపంచ శాంతిని అలీనోద్యమం కాంక్షించింది.
- జవహార్‌లాల్ నెహ్రూ అలీనోద్యమానికి మూలపురుషుడు.
- అలీనోద్యమం అనుసరించే దేశాలు యుద్ధాలకు తలపడే కూటమిలకు దూరంగా ఉంటాయి.
- భారతదేశంలో పాటు స్విట్జర్లాండ్, స్వీడన్, ఆస్ట్రియా, యగోస్లేవియా, ఐర్లాండ్, ఈజిప్టు వంటి దేశాలు అలీనోద్యమంలో భాగస్వాములు.
- ఈ అలీనదేశాలు ప్రపంచ శాంతిని కాపాడుతూ వచ్చాయి.
- తృతీయ శక్తిగా అవతరించి యుద్ధ నివారణలో కృషి చేశాయి.

3. ప్రపంచ శాంతి పరిరక్షణలో U.N.O పాత్రని అంచనా వేయండి?

జ. ప్రపంచ శాంతి పరిరక్షణలో ఎన్నో ఫలప్రద కార్యాలని U.N.O సాధించింది. వాటిలో ముఖ్యమైనవి.

- డచ్చివారి అధిపత్యం నుంచి ఇండోనేషియాకు స్వాతంత్ర్యం సంపాదించపెట్టడంలో U.N.O కీలక పాత్ర పోషించింది.
- యూదులకు, అరబ్బులకు మధ్య పాలస్తీనాలో ఏర్పడిన వివాదాలను పరిష్కరించింది. యూదులకు ప్రత్యేకంగా ఇజ్రాయల్ దేశాన్ని ఏర్పాటుచేసింది.
- సైనిక చర్య చేసి ఉత్తర కొరియా దక్షిణ కొరియాపై దూరాక్రమణ నిలిపివేసింది.
- సూయజ్ కాలువ వివాదంలో ఇంగ్లాండు, ఈజిప్టుల మధ్య యుద్ధాన్ని నివారించింది.
- పాకిస్తాన్ కాశ్మీర్‌పై దూరాక్రమణ జరిపినపుడు U.N.O కలుగ జేసుకొని భారత్ – పాకిస్తాన్ మధ్య యుద్ధాన్ని నివారించింది.
- గ్రీకులకి, టర్క్స్‌కి మధ్య ఏర్పడిన వివాదంలో సైప్రస్‌కు సహకరించింది.
- బెల్జియం అధిపత్యం నుంచి కాంగోను తప్పించి, కాంగోకు స్వాతంత్ర్యం వచ్చేటట్లు చేసింది.
- ఇరాక్ కువైట్‌ను ఆక్రమించికొన్నప్పుడు, అమెరికా సహాయంతో కువైట్‌ను ఇరాక్ అధిపత్యం నుంచి తప్పించి కువైట్‌ను స్వతంత్రదేశంగా చేయడంలో U.N.O కీలక పాత్ర పోషించింది.

- సామ్రాజ్యవాద పాలన నుంచి దాదాపు 60 దేశాలకు విముక్తి కల్పించడంలో తోడ్పడింది.
- నిరాయుధీకరణ, అణుబాంబుల నియంత్రణ గురించి U.N.O ఏర్పాటు చేసిన కమిటీలు ప్రయత్నిస్తున్నాయి.

బహుళైచ్ఛిక ప్రశ్నలు

1. ట్రూమన్ సిద్ధాంతం ద్వారా సహాయం పొందిన దేశాలు
   ఎ) టర్కీ – ఇరాన్ బి) గ్రీస్ – టర్కీ సి) గ్రీస్ – ఇటలీ డి) టర్కీ – ఇరాక్
2. మార్షల్ ప్రణాళిక ఒక
   ఎ) రాజకీయప్రణాళిక బి) సాంఘీక ప్రణాళిక సి) ఆర్థిక ప్రణాళిక డి) మతపరమైన ప్రణాళిక
3. బ్రుస్సెల్స్ సంధి జరిగిన సం॥
   ఎ)1940 బి) 1948 సి) 1945 డి) 1949
4. రష్యా విదేశాంగ మంత్రి
   ఎ) మార్షల్ బి) ట్రూమన్ సి) స్టాలిన్ డి) మాల్తోవ్
5. వార్సా సంధిని ఏర్పాటు చేసిన దేశం
   ఎ) రష్యా బి) అమెరికా సి) ఇటలీ డి) జపాన్
6. బాండుంగ్ సమావేశం జరిగిన సం॥
   ఎ) 1958 బి) 1948 సి) 1980 డి) 1955
7. అలీన ఉద్యమ రూపశిల్పి
   ఎ) గాంధీ బి) నెహ్రూ సి) ఠాగూర్ డి) తిలక్
8. తృతీయ కూటమిగా ఏర్పడ్డ దేశాలు
   ఎ) స్వాపోదేశాలు బి) ఐరోపాదేశాలు సి) అలీన దేశాలు డి) ఆసియా దేశాలు
9. సూయజ్ కాలువను జాతీయంచేసింది
   ఎ) టిటో బి) సాదత్ సి) నాజర్ డి) సుకర్నో
10. ''న్యూడిల్ విధానాన్ని'' ప్రవేశపెట్టిన అమెరికా అధ్యక్షుడు
    ఎ) కూలిడ్జ్ బి) ఐసన్ హోవర్ సి) రూజ్‌వెల్ట్ డి) రీగన్
11. 1949లో చైనా ఎవరి నాయకత్వంలో పీపుల్స్ రిపబ్లిక్‌గా అవతరించింది.
    ఎ) మావో – సే –టుంగ్ బి) డా.జియాంగ్ సి) చౌ–ఎన్–లై డి) చాంగ్ కై షేక్
12. నాటో ఏర్పాటైన సం॥
    ఎ) 1939 బి) 1919 సి) 1965 డి) 1949
13. సూయజ్ కాలవని జాతీయం చేసిన సం॥
    ఎ) 1956 బి) 1955 సి) 1976 డి) 1966

జవాబులు

1. బి 2. సి 3. బి 4. డి 5. ఎ 6. డి 7. బి 8. సి 9. సి 10. సి 11. ఎ 12. డి 13.ఎ

ఖాళీలను పూరింపుము

1. ..... ప్రణాళిక మార్షల్ ప్రణాళికకు ప్రతిచర్యగా ప్రారంభించినది.
2. వార్సాకూటమి ఏర్పాటు చేసిన సం॥ .....
3. రెండవ ప్రపంచ యుద్ధం తర్వాత అలీనదేశాలు .....గా అవతరించాయి.
4. అరబ్బులకు .....కు మధ్య ఏర్పడిన సమస్యే పాలస్తీనా సమస్య
5. కాంగో స్వాతంత్ర్యం పొందిన సం॥ .....
6. న్యూడిల్ విధానాన్ని అనుసరించిన అమెరికా అధ్యక్షుడు .....
7. రెండవ ప్రపంచ యుద్ధంలో మిత్రపక్షాల సేనా నాయకుడు.....
8. చైనాలో 1921లో కమ్యూనిస్ట్ పార్టీ స్థాపకుడు .....
9. 1962లో క్యూబా సంక్షోభాన్ని పరిష్కరించింది.....
10. చైనాలో చారిత్రాత్మకమైన లాంగ్‌మార్చ్‌ని నిర్వహించినది.....
11. ఫార్మోసా ప్రస్తుత పేరు .....
12. జింబాబ్వేకు మొదటి అధ్యక్షుడు.....
13. మావో ప్రసురించిన వ్యాసం.....
14. మావోను ప్రభావితం చేసిన వ్యక్తి .....
15. ఐక్యరాజ్య సమితి ప్రస్తుత కార్యదర్శి .....
16. U.N.O లో ప్రస్తుత సభ్యదేశాల సంఖ్య .....
17. కాంగోకు వెళుతూ విమాన ప్రమాదంలో మరణించిన U.N.O కార్యదర్శి .....

జవాబులు

1. మాల్తోవ్ 2.1955 3.తృతీయ కూటమి 4. యూదుల 5. 1960 6. రూజ్‌వెల్ట్
7. ఐసన్ హోవర్ 8. మావో-సే-టుంగ్ 9. U.N.O 10. మావో-సే-టుంగ్ 11. తైవాన్
12. రాబర్ట్ ముగాబే 13. ఎస్టటీ ఆఫ్ ఫిజికల్ కల్చర్ 14. కార్లమార్క్స్ 15. బాన్ కీ మూన్
16. 193 17. దాగ్ హామర్‌షీల్డ్

జతపరచండి

1.	చౌ-ఎన్-లై	( )	ఎ. ఈజిప్టు
2.	టిటో	( )	బి. ఇండోనేషియా
3.	నాజర్	( )	సి. యగోస్లేవియా
4.	సుకర్నో	( )	డి. రష్యా
5.	నికితా కృశ్చేవ్	( )	ఇ. చైనా

జవాబులు

1. ఇ 2. సి 3. ఎ 4. బి 5. డి

2.

1.	నాటో	( )	ఎ. 1956
2.	నార్సాకూటమి	( )	బి. 1949
3.	U.N.O	( )	సి. 1948
4.	బ్రస్సెల్స్ సంధి	( )	డి. 1955
5.	సూయజ్ కాల్వ సంక్షోభం	( )	ఇ. 1945

జవాబులు

1. బి 2. డి 3. ఇ 4. సి 5. ఎ

3.

1.	మావో	( )	ఎ. జాతి వివక్ష
2.	పంచ శీల రూపశిల్పి	( )	బి. భారత్ – పాకిస్తాన్
3.	దక్షిణాఫ్రికా	( )	సి. ఎర్రసైన్యం
4.	కాశ్మీర్ సమస్య	( )	డి. మిత్ర రాజ్యాల సైన్యాధ్యక్షుడు
5.	ఐసన్ హోవర్	( )	ఇ. నెహ్రూ

జవాబులు

1. సి 2. ఇ 3. ఎ 4. బి 5. డి